www.prajasakti.com
ప్రజాశక్తి
ఆదివారం 3 డిసెంబర్ 2023
5
డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ

శరవేగంగా సచివాలయాల నిర్మాణ పనులు

ప్రజాశక్తి కథనాలకు స్పందన

ప్రజాశక్తి-మండపేట

మండలంలోని 12 గ్రామ పంచాయతీల్లో సచివాలయాల నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. నిలిచిపోయిన సచివాలయ భవన నిర్మాణాలతో అటు ఉద్యోగులు, ఇటు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారనిఇబ్బందులు పడుతున్నారని 'ప్రజాశక్తి' లో ఇటీవల ప్రచురితమైన వార్తలకు స్పందించిన అధికారులు భవన నిర్మాణ పనులు వేగవంతం చేశారు. మారేడుబాక, జెడ్.మేడపాడు, ఎడిద గ్రామాల్లో నిర్మాణ పనులు జరుగుతున్నాయని పూర్తి చేసి ప్రారంభించేందుకు చర్యలు చేపడుతున్నామని మండల జెఇ నాగేశ్వరావు తెలిపారు.

మారేడుబాకలో సచివాలయం భవన నిర్మాణం

తుపానుతో రైతుల గుండెల్లో గుబులు

ధాన్యం రాశులు భద్రపరచడంలో రైతుల పాట్లు

పంట చేతికొచ్చే సమయానికి అకాల వర్షాలు.. కమ్ముకుంటున్న మబ్బులు అన్నదాత గుండెల్లో గుబులు పుట్టిస్తున్నాయి. తుపాను హెచ్చరికలతో రైతుల గుండెల్లో గుబులు నెలకొంది. రెండు రోజుల్లో తీరాన్ని తాకనున్న మిచౌంగ్ తుపాను. డిసెంబర్ 5–6న సార్లు తీరాన్ని తాకనున్న భారీ తుపాను బంగాళాఖాతంలో తీవ్ర వాయుగుండం మరింత బలపడి తుపానుగా మారనుంది. ఈ తుపాను ప్ర తుఫాన్ గా మారి నెల్లూరు – కావలి తీరం వద్ద పాక్షికంగా తీరాన్ని తాకి బలహీనపడి తుపాను గా మళ్లీ బాపట్ల కి దగ్గరగా తీరాన్ని తాకనుంది. మొత్తం కోస్తాంధ్రలో భారీ నుంచి అతిభారీ వర్షాలు, గాలులు 70–80 కి.మీ. (గంటకు) వీచే అవకాశాలు ఎక్కువగా ఉందని జిల్లా యంత్రాంగం ఇప్పటికే హెచ్చరికలు జారీ చేసింది.

ప్రజాశక్తి-రాజోలు

జిల్లాలో 1.53 లక్షల ఎకరాల్లో వరి సాగు చేపట్టగా.. రామచంద్రపురం డివిజన్‌లోని రామచంద్రపురం, మండపేట నియోజకవర్గాల్లో వరికోతలు ప్రారంభమయ్యాయి. అమలాపురం డివిజన్‌లో అక్కడక్కడ స్వల్పంగా రైతులు వరి కోతలు పూర్తి చేసి మాసూళ్లు చేపడుతున్నారు. జిల్లా వ్యాప్తంగా సుమారు 12 వేల ఎకరాల్లో మాత్రమే మాసూళ్లు పూర్తికాగా.. కొన్ని చోట్ల పంట పనల మీద ఉంది. పంటచేతికొచ్చే దశలో వాతావరణం మేఘావృతం కావడంతో రైతులు హడావుడిగా కట్టేతకట్టి గట్టుమీదకు తెస్తున్నారు. వాతావరణ పరిస్థితుల దష్ట్యా రైతులు కోతలు నిలుపుదల చేశారు. ఖరీఫ్ సీజన్‌లో ఎక్కువగా రైతులు ముంపును తట్టుకునే స్వర్ణ రకం (ఎంటీయూ 7029)ను సాగు చేయడం ఆనవాయితీ. సుమారు 50 శాతానికి పైగా స్వర్ణ రకం వరి వంగడాన్నే పెట్టారు. కోతకు వచ్చిన వరిచేలు ప్రస్తుతం వీస్తున్న గాలులకు పూర్తిగా నేలమట్టమవుతున్నాయి. బలమైన గాలుల కారణంగా నేలవాలిన వరిచేలు కోతలు కోయడానికి, కట్టేతకు ఎకరాకు మరో అయిదుగురు కూలీలు అదనంగా కావాల్సి రావడంతో.. మాసూళ్లకు తమపై మరింత భారం పడుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రెండు రోజులపాటు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో వారు ఆందోళన చెందుతున్నారు.

రాజోలు మండలం శివకోడులో ధాన్యాన్ని ఒబ్బిడి చేసుకుంటున్న రైతులు

కె.గంగవరం మండంల శివల్లో ధాన్యం ఆరబెడుతున్న రైతులు

పంట చేతికొచ్చే సమయంలో...!

ఈ ఖరీఫ్‌లో అన్నదాతలు ఎదుర్కొన్న ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు. పెట్టుబడులు పెట్టి పంటను కాపాడుకుంటే.. చేతికొచ్చే సమయానికితుపానుప్రభావంతో వర్షాలు కురిసే అవకాశాలు కనిపిస్తున్నాయి.

ఆక్వాకు తుపాను గండం

తుపాను రానుందన్న వాతావరణశాఖ హెచ్చరికతో ఆయా రైతుల్లో భయాందోళన నెలకొంది. రెండురోజులుగా వాతావరణం చల్లబడి చిరుజల్లులు పడటంతో చెరువుల్లో నీరు చల్లబడి ఆక్సిజన్ కొరత ఏర్ప డింది. దీంతో రొయ్యలు మతువాత పడే ప్రమాదం ఉందని వారంతా దిగాలు చెందు తున్నారు. రెండు సంవత్సరాలుగా డిసెంబర్‌లో సంభవించే తుపాన్లతో ఆక్వా రైతులు తీవ్ర నష్టాల బాట పట్టి అప్పుల పాలవుతున్నారు. ఎన్నో ఒడిదొడు కులు ఎదుర్కొంటున్నారు.అంబేద్కర్ కోనసీమలో దాదాపు అధికారికంగా, అనాదికారికంగా సుమారు 35 వేల ఎకరాల్లో రొయ్యల సాగు అవుతోంది. రొయ్యలు పట్టుబడికి వచ్చే సమయానికి తుపాన్లు సంభ వించి ఆక్వా రైతులను కోలుకోలేని దెబ్బతీస్తున్నాయి. లక్షలాది రూపాయలు పెట్టుబడి పెట్టడంతో ప్రతికూల వాతావరణం నుంచి బయటపడాలని రేయింబవళ్లు చెరు వుల వద్దే కాపలా ఉంటున్నారు. ఇప్పటికే ఎకరానికి సుమారు రూ.1.5 లక్షలు పెట్టుబడి పెట్టారు. మేత ధరలు, లీజు పెరగటంతో పాటు రొయ్యలకు గిట్టుబాటు ధర లేకపోవటంతో ఆక్వా రైతులు కొట్టుమిట్టాడుతున్నారు. ఇలాంటి తరుణంలో తుపాను సంభవిస్తుందని వాతావరణ హెచ్చరికలతో ఆక్వా రైతుల గుండెల్లో రైళ్లు పెరిగెడుతున్నాయి.

మామిడికుదురు తుపాను ముప్పు పొంచి ఉందని హెచ్చరికలు జారీ చేయడం తో రైతులు ఆందోళనచెందుతున్నారు. జిల్లాలో 1.52లక్షల ఎకరాలలో ఖరీఫ్ వరి సాగు చేశారు. **రామచంద్రపురం** తుఫాను ప్రభావంతో ఈనెల 5 వరకు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ ప్రకటించడంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారు.కోతల నిలిచిపోగాభారీ వర్షాలతో నేలకొరిగే ప్రమాదం పొంచి ఉంది. కోతలు వాయిదా వేసుకోవాలని, ధాన్యం రాశులపై టార్పాలిన్లను కప్పాలని వ్యవసాయాధికారులు సూచిస్తున్నారు. **ఉప్పలగుప్తం** తుపాను ప్రభావంతో పంటను ఒబ్బిడి చేసుకునేందుకు రైతులు పరుగులు తీస్తున్నారు. మండలంలో 5134 ఎకరాల్లో ఈసారి ఖరీఫ్ సాగు చేశారు. మండలంలో 1650 ఎకరాల్లో కోతలు పూర్తయినట్టు వ్యవసాయాధికారి జి.కుమార్ బాబు తెలిపారు.

తుపానుపై అప్రమత్తం

ప్రజాశక్తి-అమలాపురం

తుపాను హెచ్చరికల నేపథ్యంలో విపత్కర పరిస్థితులు తలెత్తిన సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు సన్నద్ధం కావాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్.జవహర్ రెడ్డి కోస్తా తీరం వెంబడి ఉన్న 12 జిల్లాల కలెక్టర్లకు సూచించారు. శనివారం అమరావతి నుంచి ఆయన 12 జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి మాట్లాడారు. కోస్తాంధ్రపై' మిచౌంగ్ 'తుపాన్ తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని చెన్నై-మచిలీపట్నం మధ్య తీరం దాటే అవ కాశం ఉందన్నారు. ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని తుపానును ఎదుర్కొనడానికి అధికార యంత్రాంగం సన్నద్ధం కావాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా స్థాయి అధికారులతో జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా మాట్లాడుతూ జిల్లాలో కోస్తా తీరం వెంబడి 37 పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేశామని, పల్లపు ప్రాంతాల్లో నివాసం ఉంటున్న వారిని తుపాను హెచ్చరికల అనుగుణంగా సురక్షిత ప్రాంతాలకు పునరావాస కేంద్రాలకు తరలించేందుకు కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేసి సన్నద్ధంగా ఉండాలన్నారు. కార్య క్రమంలో జిల్లా జెసిఎస్.నుపూర్ అజయ్, జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్. సత్తిబాబు, స్థానిక రెవెన్యూ డివిజనల్ అధికారి జి.కేశవర్ధన రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఏ బోసుబాబు, ట్రాన్స్‌కో కార్యనిర్వాహక ఇంజినీర్ రవికుమార్, మత్స్య శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

277 మందికి లీజు పట్టాల పంపిణీ

ప్రజాశక్తి-రామచంద్రపురం

కె.గంగవరం మండలంలోని శేరిలంక గ్రామంలో 277 మంది రైతులకు లీజుపై పట్టాలను రాష్ట్ర బిసి సంక్షేమ శాఖా మంత్రి చెల్లుబోయిన వేణు గోపాలకష్ణ శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేదలకు ఆసరాగా ఉండటమే సిఎం జగన్ రెడ్డి లక్ష్యమన్నారు. అందులో భాగంగా గోదావరి లంక గ్రామ పేద రైతాంగానికి ప్రభుత్వం పట్టా భూముల లీజు ఇచ్చేవిధంగా పెద్ద ఎత్తున కార్యక్రమం చేపట్టిందన్నారు. లంక భూముల్లో జీవనం సాగించే వారికి పట్టా భూముల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. దీనివల్ల రైతులకు ఆత్మస్థైర్యం కలుగుతుందన్నారు. లంక గ్రామాల్లో పాడి పరిశ్రమతో పాటు, మేకల పంపకం, నాటు కోళ్ల పెంపకానికి ప్రభుత్వపరంగా సబ్సిడీ, బ్యాంకు రుణ సదుపాయం కల్పించడానికి కషి చేస్తానని మంత్రి తెలిపారు. గ్రామంలో మంచినీటి సమస్య ఉందని త్వరలో మంచినీటి సమస్యను పరిష్కరించే విధంగా కషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొండేపూడి భద్రరావు, తహశీల్దార్ వైద్యనాథ్ శర్మ, ఎంపిపి నాగమణి, రవ్వా భూషణం, పంపన సత్యానందం, స్థానిక ప్రజాప్రతినిధులు లబ్ధిదారులు పాల్గొన్నారు.



శేరిలంకలో పట్టాలు పంపిణీ చేస్తున్న మంత్రి వేణు

ప్రతి విద్యార్థీ పోటీపడి ఉన్నత స్థాయికి ఎదగాలి

ప్రజాశక్తి - మామిడికుదురు(పి.గన్నవరం)

ప్రతి విద్యార్థి పోటీపడి ఉన్నత స్థాయికి ఎదగాలని పి.గన్నవరం ఎంఎల్ఎ కొండేటి చిట్టిబాబు పేర్కొన్నారు. పి.గన్నవవరం మండలం గంటి పెదపూడి, ఉడిమూడి జిల్లా పరిషత్ హైస్కూళ్లకు జగనన్న గోరుముద్దలో మంజూరైన వంట పాత్రలను మధ్యాహ్నం భోజన నిర్వాహకులకు శనివారం అందించారు. అదేవిధంగా విద్యార్థులకు క్రీడాసామగ్రి కిట్లను అందించారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనం రుచి చూశారు. జి.పెదపూడి పంచాయతీ వద్ద 67 మంది రైతులకు 9 ఎకరాల 64 సెంట్లు పెరుగులంక భూములు అయిదు సంవత్సరాల పాటు లీజు భూములు పట్టాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ లు దంగేటి సత్యనారాయణ, ఎన్.ప్రసన్నకుమార్, సర్పంచ్‌ల సమాఖ్య అధ్యక్షులు టి.బంగారు నాయుడు, రవిరాజు, డి.దుర్గారావు, జి.పెదపూడి హైస్కూల్ హెచ్ఎం ఎన్.ఎలిజబెత్, ఉడిముడి హైస్కూల్ హెచ్ఎం ఎమ్.మహాలక్ష్మి, మరియు ఉపాధ్యాయులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పి.గన్నవరం మండలం గంటి పెదపూడి హైస్కూల్లో క్రీడా సామగ్రి అందజేస్తున్న ఎంఎల్ఎ కొండేటి చిట్టిబాబు

మహిళలకు ఉపాధి కల్పించడమే లక్ష్యం

ప్రజాశక్తి -మామిడికుదురు

క్వాయర్ బోర్డు ద్వారా మహిళలకు స్వయం ఉపాధి కలిపించడమే లక్ష్యమని బోర్డు రీజనల్ అధికారి టిఎస్.యేసు దాసు అన్నారు. పాశర్లపూడి లో శనివారం కోకొనట్ ఫార్మర్ ప్రొడ్యూ సర్ కంపెనీ ఛైర్మన్ వేగి వెంకటేశ్వరావు ఆధ్యక్షతన జరిగిన సమావేశం లో శిక్షణ పొందిన 20మంది మహిళలకు సర్టిఫికెట్లు అందజేశారు.

మామిడికుదురు మండలం అప్పనపల్లిలో అన్నదానం విరాళం ఇచ్చిన దాతకు చిత్రపటం అందిసున్న చైర్మన్

నిత్యాన్నదానానికి విరాళాల అందజేత

ప్రజాశక్తి -యంత్రాంగం

జిల్లాలోని ప్రముఖ ఆలయాల్లో నిత్యాన్నదానం నిమిత్తం దాతలు విరాళాలు అందజేశారు.

ఆత్రేయపురం ర్యాలీ జగన్మోహిని కేశవ మరియు గోపాల స్వామి ఆలయంలో అన్నదానానికి శనివారం అమలాపురానికి చెందిన చెరుకూరి అజిత్ రమ్యశ్రీ దంప తులు రూ.50,116 ఇఒ కృష్ణ చైతన్యకు అందజేశారు. వీరికి స్వామివారి దర్శనం అనంతరం అర్చకులు ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలతో పాటు స్వామి వారి ఫొటో చరిత్ర పుస్తకాన్ని అందజేశారు. అప్పనపల్లి శ్రీబాలబాలాజీ స్వామి శాశ్వత నిత్య అన్నదాన ట్రస్టుకు కేశనపల్లితూర్పు పాలెం వాసులు కామిసెట్టి వీరవెంకట సత్య నారాయణ, ధనలక్ష్మి దంపతులు చంద్రరావు, సావిత్రి పేరున శాశ్వత అన్నదాన ట్రస్ట్‌కు రూ.14,116 విరాళం ఇచ్చారని సహాయ కమిషనర్ గ్రంధి మాధవి తెలిపారు. దాత దంపతులకు ఛైర్మన్ చిట్టూరి రామకృష్ణ, ధర్మ కర్తలు చిట్టాల సత్తిబాబు, కొమ్ముల సూరి బాబు స్వామి వారి చిత్రపటం అందచేశారు.

అధికారం వచ్చాక అందరికీ న్యాయం

పాదయాత్రలో నారా లోకేశ్

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి, యంత్రాంగం

పిఠాపురం టిడిపి అధికారంలోకి వచ్చాక అన్ని సామాజిక తరగతులకూ న్యాయం చేస్తామని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హామీ ఇచ్చారు. శనివారం యువగళం పాదయాత్ర కాకినాడ రూరల్ నియోజకవర్గం నుంచి మొదలై పిఠాపురం నియోజకవర్గంలోకి ప్రవేశించింది. ఈ సందర్భంగా పలు గ్రామాల్లో వివిధ సామాజిక తరగతులకు చెందిన వారు, ప్రైవేటు టీచర్స్, లెక్చరర్స్, మెకానిక్స్ తదితరులు తమ సమస్యలపై లోకేష్‌కు వినతిపత్రాలు అందించారు. ఆయనతో సెల్ఫీలు దిగారు. కుక్కుటేశ్వరస్వామి ఆలయం సెంటర్‌లో ప్రైవేట్ టీచర్స్, లెక్చరర్స్ అసోసేయేషన్ ప్రతినిధులు లోకేష్‌కు వినతిపత్రం ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేటు టీచర్స్, లెక్చరర్లు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. సిఎం వైఎస్.జగన్ విద్యారంగాన్ని పూర్తిగా భ్రష్టుపట్టించారని లోకేష్ విమర్శించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రైవేటీ టీచర్లు, లెక్చరర్లకు ప్రభుత్వ పథకాలు వర్తించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రభుత్వాసుపత్రి వద్ద బిసిలతో ఆయన మాట్లాడారు. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ 10 శాతం తగ్గించడంతో 16,500 మంది బిసిలు పదవులకు దూరమయ్యారన్నారు. రూ.75,760 కోట్ల సబ్ ప్లాన్ నిధులను దారిమళ్లించి అన్యాయం చేశారన్నారు. అంబేద్కర్ సెంటర్‌లో ఎస్‌సిలు వినతిపత్రం అందించారు. జగన్ రద్దు చేసిన 27 దళిత సంక్షేమ పథకాలను పునరుద్ధరించాలని కోరారు. కాకినాడలో డ్రైవర్ సుబ్రహ్మణ్యంను దారుణంగా హత్య చేసి డోర్ డెలివరీ చేసిన ఎంఎల్‌సి అనంతబాబును జగన్ వెంటేసుకుని తిరుగుతున్నారన్నారు. పిఠాపురం పాతబస్టాండులో మోటారు మెకానిక్స్ సంక్షేమ సంఘం ప్రతినిధులు కలిసి వినతిపత్రం ఇచ్చారు. నియోజకవర్గ పరిధిలోని పిఠాపురం, యు.కొత్తపల్లి మండలంలో ఉప్పాడ వరకు పాదయాత్ర సాగింది.

కౌలు రైతుల సమస్యలపై వినతి

రాష్ట్రంలోని కౌలు రైతుల సమస్యలపై లోకేష్‌కు సంఘం జిల్లా కార్యదర్శి వల్లు రాజబాబు వినతిపత్రం ఇచ్చారు. రాష్ట్రంలో కోటీ 20 లక్షల మంది కౌలు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారని తెలిపారు. వ్యవసాయంలో ఖర్చులు అధికం కావడం వల్ల భూ యజమానులు భూమిని వదిలి ఇతర ప్రాంతాలకు వెళ్లి వ్యాపార రంగంలో స్థిరపడుతున్నారన్నారు. కూలి, నాలి చేసుకునే ఎస్‌సి, బిసి, ఒలు కౌలు వ్యవసాయం చేస్తున్నారని తెలిపారు. అటువంటి కౌలు రైతులకు రెక్కల కష్టం మిగలడం లేదని అన్నారు. ఈ కాలంలో పెరిగిన ధరలు, గిట్టుబాటు ధర లేకపోవడం కౌలు రైతులకు అప్పులే మిగులుతున్నాయన్నారు.

పామాయిల్ రైతుల వినతి

సామర్లకోట రూరల్‌లో నారా లోకేష్‌కు తెలుగు రైతు జిల్లా అధ్యక్షుడు పాలకుర్తి శ్రీనివాసాచార్యులు చౌదరి ఆధ్వర్యంలో 75 కిలోల ధాన్యంతో భారీ గజమాలతో స్వాగతం పలికారు. రైతుల సమస్యలపై వివరించారు. పామాయిల్ రైతుల అసోసియేషన్ అధ్యక్షుడు పెండ్యాల బుజ్జి ఆధ్వర్యంలో తమ సమస్యలపై లోకేష్‌కు వినతిపత్రం అందించారు. పవర, పంద్రవాడలో ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప ఆధ్వర్యంలో మహిళలు లోకేష్‌కు హారతులు పట్టారు. నిమ్మకాయల రంగనాగ్, పాలకుర్తి శ్రీనుబాబు, అడబాల కుమారస్వామి, తోటకూర శ్రీనివాసు, రాజా సూరిబాబు రాజు, గుణ్ణం చంద్రమౌళి, జనసేన పెద్దాపురం ఇన్చార్జ్ తుమ్మల రామస్వామి, కంటే జగదీష్ మోహన్ పాల్గొన్నారు.

యు.కొత్తపల్లి పిఠాపురం నియోజకవర్గంలో నారా లోకేష్ బహిరంగ సభను రద్దు చేశారు. ఆయన ఆరోగ్య పరిస్థితి కారణంగా వచ్చిన అభిమానులకు సెల్ఫీలు తీసుకునే విధంగా అవకాశం కల్పించారు పిఠాపురం నుంచి నవకంద్రవాడ, కొండవరం, మీదగా ఎండపల్లి జంక్షన్‌కు లోకేష్ చేరుకుని అక్కడ బస చేయనున్నారు.

పిఠాపురంలో పాదయాత్రలో పాల్గొన్న లోకేష్

సామర్లకోటలో ధాన్యం మాల

పెదపళ్ల పిహెచ్‌సి వైద్యునిగా సాయి కిషోర్

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలోని పెదపళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వితీయ వైద్యునిగా డి.సాయి కిషోర్ బాధ్యతలు స్వీకరించారు. కాకినాడకు చెందిన ఆయనకు ఇటీవల రాష్ట్ర వైద్యారోగ్య శాఖ కమిషనరేట్ పర్యవేక్షణలో విజయవాడలో జరిగిన వైద్యుల నియామక కౌన్సిలింగ్ లో ఎంబిబిఎస్ పూర్తి చేసిన ఆరు నెలల వ్యవధిలోనే తొలిసారి స్థానిక వైద్యాధికారిగా ఆయనకు పోస్టింగ్ లభించింది. స్థానిక వైద్యారోగ్య శాఖ అధికారులు, సిబ్బందితో కలిసి పేదల ఆరోగ్య రక్షణకు తమ వంతు కషి చేస్తానని వైద్యాధికారి సాయి కిషోర్ పేర్కొన్నారు.

యాత్రికులతో కిక్కిరిసిన వెంకన్న ఆలయం

ప్రజాశక్తి-ఆత్రేయపురం

వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయానికి శనివారం యాత్రికులు పోటెత్తారు. ఉదయానే స్వామివారికి సుప్రభాత సేవ అనంతరం యాత్రికులకు దర్శనాలు కల్పించారు. కార్తీక మాసం కావడంతో వేల సంఖ్య యాత్రికులు స్వామి దర్శించుకున్నారు. యాత్రికులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ ఛైర్మన్ రుద్రరాజు రమేష్‌రాజు, ఇఒ ముదునూరి సత్యనారాయణ రాజు ఏర్పాట్లను పూర్తి చేసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆలయ ఇఒ మాట్లాడుతూ రోజురోజుకి యాత్రికులు రద్దీ పెరుగుతున్న దశ్య వారి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా యాత్రికులకు అనుగుణంగా ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. వివిధ ప్రాంతాల నుండి కాలినడకన వచ్చే యాత్రికులకు విశ్రాంతి తీసుకునేందుకు అన్ని ఏర్పాట్లను చేసామన్నారు. ఎస్ఐ బివై.కిరణ్ కుమార్ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తన సిబ్బందితో ప్రతిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు..

20 నుంచి సంస్కృతీ ఉత్సవ్

ప్రజాశక్తి-అమలాపురం

అమలాపురం హనుమాన్ మందిర్ కేంద్రంగా గత 17 సంవత్సరాలుగా రాష్ట్రస్థాయిలో నిర్వహిస్తున్న సంస్కృతీ ఉత్సవ్–23 కార్యక్రమాలు డిసెంబర్ 20, 21, 22 తేదీల్లో జరుగుతాయి అని నిర్వాహకులు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి సంబంధించి ఎల్కేజీ నుంచి పిజీ వరకు 5 విభాగాలుగా వివిధ అంశాల్లో విద్యార్థులకు పోటీలు నిర్వహిస్తారనితెలియజేశారు. ఈ పోటీలలో పాల్గొనడానికి కావలసినటువంటి వివరాలు www.akonditrust.com నందు ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేవారు పాఠశాలల తరపున డిసెంబర్ 15వ తేదీ లోపల పేర్లు నమోదు చేసుకోవాలని తెలియజేశారు. పూర్తి వివరాలు లేదా మరింత సమాచారం కొరకు మా మొబైల్ నెంబర్ 98854 50524, 81065 76555 నెంబర్లను సంప్రదించగలరని తెలిపారు.

కార్టూ'నిజం'



సౌత్ ఇండియా షాపింగ్‌మాల్ ప్రారంభం

సందడి చేసిన సినీ తారలు, హాజరైన ప్రముఖులు

ప్రజాశక్తి-అమలాపురం

కోనసీమ వాసుల సరికొత్త జీవన శైలిని ఇనుమడింపజేసే విధంగా సౌత్ ఇండియా షాపింగ్ మాల్ వారి 33వ షోరూమ్ అమలాపురం, హైస్కూల్ సెంటర్లో శనివారం శుభారంభం జరిగింది. కుటుంబంలోని అన్ని తరాల అవసరాలకు తగిన వైవిధ్యభరితమైన వస్త్రశ్రేణి, సరసమైన ధరలకు ఒకేచోట లభించడం ఈ షోరూమ్ ప్రత్యేకత.

రాష్ట్ర మంత్రులు విశ్వరూప్, చెల్లుబొయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ చేతుల మీదుగా జరిగిన ఈ కార్యక్రమంలో ప్రముఖ సినీ తారలు పాయల్ రాజ్‌పుత్, అనసూయ జ్యోతి ప్రజ్వలనం చేశారు. కుమారి పాయల్ రాజ్‌పుత్ మాట్లాడుతూ ఈ షోరూమ్‌లో అన్ని వయస్సుల వారినీ అలరించే అద్భుతమైన కలెక్షన్లు ఉన్నాయని ప్రశంసించారు. అనసూయ మాట్లాడుతూ వెరైటీ వస్త్రాలను కొనుగోలు చేయటంలో ముందుండే అమలాపురం, ఆ పరిసరాల షాపింగ్ ప్రియుల కోసం సౌత్ ఇండియా షాపింగ్ మాల్ వారు అన్ని రకాల వస్త్ర శ్రేణిని సిద్ధం చేశారని, ఇందులోని వెరైటీలు వస్త్రాభిమానుల్ని తప్పకుండా అలరిస్తాయని, అమలాపురం వాసులు ఇక్కడికి విచ్చేయగలరని అన్నారు. అనంతరం మీడియా ప్రతినిధులను ఉద్దేశించి సౌత్ ఇండియా షాపింగ్ మాల్ డైరెక్టర్ సురేశ్ సీర్ణ ప్రారంభోత్సవానికి విచ్చేసిన ప్రముఖులకు, సినీతారలు పాయల్ రాజ్‌పుత్, అన సూయకు ధన్యవాదాలు తెలియజేశారు. తెలుగు రాష్ట్రాల్లో ప్రత్యేక బ్రాండ్‌గా ముద్ర వేసుకున్న సౌత్ ఇండియా షాపింగ్ మాల్ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలోని ముఖ్యమైన కేంద్రాలతో పాటు దేశంలోని ఇతర రాష్ట్రాలకు సైతం విస్తరించబోతోందన్నారు.మరో డైరెక్టర్ అభినయ్ అమలాపురం సౌతిండియా షాపింగ్ మాల్లోని లభించే ధర్మవరం, ఆరణి, ఉప్పాడ, పోచంపల్లి, గద్వాల్ వంటి వెరైటీలతో కూడిన పట్టు కలెక్షన్ల గురించి వివరించారు. ఈ ప్రారంభోత్సవానికి అమలాపురం ఎంపీ చింతా అనురాధ,కొత్తపేట ఎంఎల్ఎ, ఆంధ్రప్రదేశ్ శాసనసభ విప్ చిర్ల జగ్గిరెడ్డి, ఎంఎల్‌సిలు ఇళ్ళ వెంకటేశ్వరరావు, తోట త్రిమూర్తులు, కె. సూర్యనారాయణ, బొమ్మి ఇజ్రాయేలు, ముమ్మిడివరం ఎంఎల్ఎ పొన్నాడ సతీష్, పి.గన్నవరం ఎంఎల్ఎ కొండేటి చిట్టిబాబు, అమలాపురం పురపాలక సంఘ అధ్యక్షురాలు రెడ్డి సత్య నాగేంద్రమణి, 13వ వార్డ్ కౌన్సిలర్, వైసిపి టౌన్ ప్రెసిడెంట్ వెంకట చంద్రశేఖర,15వ వార్డ్ కౌన్సిలర్ వాసర్ల లక్ష్మి విశిష్ట అతిథులుగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

షాపింగ్ మాల్ ప్రారంభానికి వచ్చిన సినీ తారలను చూసేందుకు వచ్చిన ప్రజలు

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న సినీ తారలు అనసూయ, పాయల్ రాజ్‌పుత్

మహిళా ఉద్యోగుల కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి-ముమ్మిడివరం

ముమ్మిడివరం లోని జిల్లా కార్యా లయాల ప్రాంగణంలో ఎయిమ్స్ ఇంజి నీరింగ్ కళాశాల ఆడిటో రియం హాలు నందు శనివారం ఎపి జెఎసి అమరావతి ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు డి.శ్రీనివాస్, జి. చిరంజీవిల అధ్యక్షతన డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా మహిళా విభాగం కమిటి ఎన్నిక జరిగింది. ఈ ఎన్నికల్లో జిల్లా మహిళా విభాగం ఛైర్ పర్సన్‌గా సిహెచ్.నాగలక్ష్మమ్మ (తహశీల్దార్, అయినవిల్లి)చ ప్రధాన కార్యదర్శిగా జి.కనకదుర్గ (గెజిటెడ్ హెచ్.ఎమ్ ముంగండ)తో పాటు వివిధ డిపార్టు మెంటులకు చెందిన మరో 10 మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. అనంతరం జిల్లా 4 వ తరగతి ఉద్యోగ జెఎసి జిల్లా అధ్యక్షుడి గా కొప్పు సూరిబాబు (రెవెన్యూ డిపార్ట్మెంట్) ప్రధానకార్యదర్శిగా జోగి గుబ్బప్ప (భూ సర్వే) లతో పాటు మరో 5 గురు సభ్యులతో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల అధికారిగా డి శ్రీనివాస్ వ్యవహరించారు. పారే లక్ష్మి మాట్లాడుతూ మహిళా ఉద్యోగులు సమస్యలను సంఘటిత ఉద్యమాల ద్వారా పరిష్కరించుకావాలని సూచిం చారు. కార్యక్రమంలో ఎపి జెఎసి అమరావతి రాష్ట్ర అసోసియేట్ ఛైర్మన్ ఫణి పేర్రాజు, రాష్ట్ర మహిళా విభాగ ప్రధాన కార్యదర్శి పొన్నూరు విజయలక్ష్మి, అసోసియేట్ ఛైర్మన్ ఎస్ శివకుమారి రెడ్డి, ట్రెజరర్ జి.పావని కో ఛైర్మన్ కోటేశ్వరి, కో ఛైర్‌పర్సన్ టివి.భవాని మరియు వివిధ సంఘ నాయకులు మరియు మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

ప్రమాణ స్వీకారం చేస్తున్న నూతన కార్యవర్గం

పొలిటికల్ అటెన్షన్..

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

ఓ వైపు జిల్లాలో వేగంగా మారుతున్న రాజకీయ పరిణామాలు, మరోవైపు తెలంగాణలో జరిగిన ఎన్నికల ఫలితాలు ఉత్కంఠ నెలకొంది. తెలుగుదేశం పార్టీ యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం కార్యక్రమం కోనసీమ జిల్లా నుంచే పున:ప్రారంభించిన విషయం విదితమే. స్కిల్ డవలప్మెంట్ కార్పొరేషన్లో అక్రమాలు జరిగాయనే ఆరోపణలతో ఆ పార్టీ అధినేత చంద్రబాబును రిమాండ్కు తరలించడంతో యువగళం తాత్కాలికంగా బ్రేక్ పడింది. అనంతరం చంద్రబాబుకు బెయిల్ రావటం, రోజుల వ్యవధిలోనే యువగళం ప్రారంభించడంతో టిడిపి శ్రేణులలో నూతన ఉత్సాహం నిండింది. మరోవైపు అధికార పార్టీలోనూ మంత్రులు రాక, సభలు సమావేశాల నిర్వహణతో పార్టీ శ్రేణులు ఆకట్టుకునే ప్రయత్నం జరుగుతోంది. రాబోయే ఎన్నికలే లక్ష్యంగా సంకేతాలు వినిపిస్తున్నాయి. అధికార వైసిపి, ప్రతిపక్ష టిడిపి నిర్వహించే బహిరంగ సభలు విమర్శలు, ప్రతి విమర్శలతో హోరెత్తుతున్నాయి. కొన్ని సందర్భాలలో వ్యక్తిగత విమర్శలు సైతం పాల్పడటం సాధారణ ప్రజలను విస్తుగొలుపుతోంది. తెలంగాణలో ఎన్నికల ఫలితాలు నేడు విడుదల కానున్న విషయం విదితమే. ఈ నేపథ్యంలో గెలుపు ఓటములపై జిల్లాలోనూ జోరుగా చర్చ జరుగుతుంది. ఉమ్మడి గోదావరి జిల్లాలోని అత్యధిక జనాభా హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాల్లో స్థిరపడటంతో అక్కడి ఫలితాలపై ఉత్కంఠ నెలకొంది.

గోదారి గలగలలు

అధికారులు సమాయత్తం

రాబోయే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలకు అధికార యంత్రాంగం చకచకా ఏర్పాట్లు పూర్తి చేస్తుందా..? అంటే ఔననే సమాధానం వినిపిస్తోంది. ఉన్నతాధికారుల ఆదేశాలతో ఇప్పటికే ఓటర్ల జాబితాను ప్రకటించిడం, అభ్యంతరాలను స్వీకరించడం వంటి కీలక కార్యక్రమాలు నిర్వహించిన విషయం విదితమే. మరోవైపు కొత్త ఓట్లు నమోదుకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి యువతను ఓటర్లుగా చేర్పుతున్నారు. రిటర్నింగ్ అధికారులు కేటాయింపు ప్రక్రియ పూర్తయింది. అధికార, ప్రతిపక్ష పార్టీలతో ఉన్నతాధికారులు సమావేశాలు నిర్వహించడంతోపాటు రాబోయే ఎన్నికల విధులతో ప్రత్యక్ష సంబంధం ఉన్న పలువురు అధికారులు, ఉద్యోగుల బదిలీలకు కసరత్తులు ప్రారంభం అయ్యాయి. ఓటింగ్ నిర్వహణకు బ్యాలెట్ యూనిట్లు (బియూ), ఓటర్ వెరి ఫైడ్ పేపర్ ఆడిట్ ట్రయల్ (వివిప్యాట్), కంట్రోల్ యూనిట్లను రాష్ట్ర ఎన్నికల సంఘం పంపింది. బెంగుళూరు బెల్ కంపెనీ నుంచి సరఫరా చేసిన 4930 వివి ప్యాట్స్ను రాజకీయ పార్టీ ప్రతినిధుల సమక్షంలో తనిఖీలు చేసి స్ట్రాంగ్ రూం గోడౌన్ డిపాజిట్ చేశారు. ఇప్పటికే ఫస్ట్లెవల్ కమిటీ (ఎఫ్ఎల్సి) పరిశీలన ప్రక్రియను సైతం పూర్తి చేశారు. అత్యంత కీలకమైన వివి ప్యాట్లను లాలాచెరువులోని స్ట్రాంగ్రూంలో భద్రపరిచారు. సిసి కెమెరా, 24 గంటల పర్యవేక్షణతో కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టారు.

ముందస్తు రబీ సాధ్యమేనా?

జిల్లాలో ముందస్తుగా రబీ సాగు సాధ్యమేనా అనే ప్రశ్న తలెత్తుతోంది. అధికారులు సూచనల మేరకు ఈ నెల ఒకటో తేదీ నుంచే సాగుకు సిద్ధం కావాలని ఆదేశించారు. నీటి ఎద్దడి నేపథ్యంలో ప్రణాళిక బద్ధంగా సాగు చేపట్టకపోతే ఇబ్బందులు తలెత్తే అవకాశాలు లేకపోలేదు. అయితే ఖరీఫ్ సాగుకు సంబంధించి ఉమ్మడి జిల్లాలో ఇప్పటికి 50 శాతం మాత్రమే కోతలు పూర్తయ్యాయి. మిగిలిన 50 శాతం పూర్తయ్యేందుకు నెలాఖరు వరకూ సమయం పడుతుందని రైతులు, రైతు సంఘాలు అభిప్రాయపడుతున్నాయి. మరో వైపు తుపాను హెచ్చరిక రైతులను కంటిమీద కునుకు లేకుండా చేస్తుంది. ఆరుగాలం పండించిన పంట దిగుబడులను ఒబ్బిడి చేసుకునేందుకు రైతులు తంటాలు పడుతున్నారు. ఈ పరిస్థితులను అధిగమించి రైతులు తర్వాత పంటకు సిద్ధమయ్యేందుకు కనీసం నెల రోజులు వ్యవధి తప్పదు. సాగునీటి కేటాయింపులకు సంబంధించి అధికారులు ఏ మేరకు జాగ్రత్తలు తీసుకుంటారో వేచి చూడాలి.

ఆశా వర్కర్ల పోరాటం విజయవంతం

శీలబోయిన దుర్గాదేవి కుటుంబానికి న్యాయం చేయాలంటూ ఆశా వర్కర్లు చేపట్టిన ఆందోళన విజయవంతమైంది. దుర్గాదేవి కుటుంబానికి న్యాయం చేయాలని సంఘం ఆధ్వర్యంలో 11 రోజులుగా దీక్షను చేపట్టడంతో అధికారులు దిగొచ్చారు. దుర్గాదేవి కుటుంబానికి ఉద్యోగం ఇస్తామని లిఖిత పూర్వక హామీని ఆశా వర్కర్ల ఆందోళనతో సాధించుకున్నారు.

నేరాలు ఘోరాలు

నాటుసారా తయారీ కేంద్రంపై దాడి

ప్రజాశక్తి - గోపాలపురం

మండలంలోని గుడ్డిగూడెంలో నాటు సారా తయారీ కేంద్రంపై ఎస్ఇబి అధికారులు శనివారం దాడి చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలను ఎస్ఇబి సిఐ డి.సిద్దా మీడియాకు వెల్లడించారు. ముందస్తుగా తమకు వచ్చిన సమాచారంతో ఎస్ఇబి ఎస్ఐ పి. సుధీర్, సిబ్బంది గుడ్డిగూడెంలో దాడులు నిర్వహించారు. ఈ దాడిలో తొక్కిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన దిరిసిపోము చిట్టిబాబును అరెస్టు చేసినట్లు తెలిపారు. ఈ దాడిలో 20 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకవడంతోపాటు, 1200 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసినట్లు చెప్పారు. అలాగే 8 మంది పాత నేరస్తులను డిటి ముందు బైండోవర్ చేసినట్లు సిఐ తెలిపారు.

మోటార్ సైకిల్ చోరీపై కేసు నమోదు

ప్రజాశక్తి - ఆత్రేయపురం

మోటార్ సైకిల్ చోరీపై పోలీసులు కేసు నమోదు చేశారు. మండలంలోని మెర్లపాలెం గ్రామానికి చెందిన చింతల శ్రీరాములు శుక్రవారం రాత్రి తన ఇంటి ముందు ఎప్పటిలాగే మోటార్ సైకిల్ పెట్టాడు. అయితే అతను ఉదయం లేచి చూసేసరికి లేకపోవడంతో గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించారని. భావించి శనివారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. అలాగే రూ.లక్షలు విలువ చేసే వాహనాలను రోడ్డుమీద పెట్టి నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా వీల్ లాక్ వేసి భద్రపరుచుకోవాలని ఎస్ఐ తెలిపారు.

20 లీటర్ల సారా స్వాధీనం, ముగ్గురు అరెస్ట్

ప్రజాశక్తి - ఏలేశ్వరం

మండలంలోని పలు గ్రామాల్లో ఎస్ఇబి అధికారులు చేసిన దాడుల్లో 20 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకొని ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ప్రత్తిపాడు ఎస్ఇబి సిఐ పి.అశోక్ తెలిపిన వివరాలు... ఏలేశ్వరం మండలం సిరిపురం గ్రామంలో ఒక మహిళ వద్ద నుంచి 10 లీటర్లు, మర్రి మహిళ వద్ద నుంచి 5 లీటర్లు, వీరవరం గ్రామంలో ఒక వ్యక్తి నుంచి 5 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకుని వారిని అరెస్టు చేశామన్నారు. అనంతరం అన్నవరం గ్రామంలో ఎస్విఐ సత్యదేవ డిగ్రీ కళాశాల ఆవరణలో మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన సదస్సు నిర్వహించి, ప్రమాణాలు చేయించడం జరిగిందన్నారు. ఈ దాడుల్లో ఎస్ఐబి ఎస్ఐ బి.శ్రీనివాసరావు, డిటిఎఫ్ ఇన్స్పెక్టర్ బి.వెంకటేశ్వరరావు, ఇంటలిజెన్స్ వింగ్ ఇన్స్పెక్టర్ కె.గిరిధర్, సిబ్బంది కృష్ణార్జున, దొరబాబు, వెంకటేశ్వరరావు, రామకృష్ణ, రాజు, రాంబాబు పాల్గొన్నారు.

భార్య కాపురానికి రాలేదని ఆత్మహత్య

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

భార్య కాపురానికి రాలేదని మనస్తాపంతో భర్త ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని పసలపూడి గ్రామంలో జరిగింది. వివరాల్లోకి వెళితే.. మండలంలోని పసలపూడి గ్రామానికి చెందిన తీట్ల విశ్వేశ్వరరావు (38), భార్య రాజీల మధ్య గత కొంతకాలంగా మనస్పర్థలు ఏర్పడి, ఇద్దరూ దూరంగా ఉంటున్నారు. ఈ క్రమంలో భార్య కాపురానికి రానందున మనస్తాపం చెందిన విశ్వేశ్వరరావు శనివారం ఇంటి వద్ద పొలంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుని తల్లి కృష్ణవేణి ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ. కె.రామారావు తెలిపారు.

రెడ్డిపల్లిలో ధాన్యం రాశుల పరిశీలన

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

అమలాపురం మండలం రెడ్డిపల్లి గ్రామంలో ధాన్యం రాశులను ఆర్డిఒ. కేవరెడ్డిని శనివారం పరిశీలించారు. తుపాను కారణంగా రైతులు తగు జాగ్రత్తలు తీసుకుని ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తరలించాలని ఆర్డిఒ. అన్నారు. రైతులు పడుతున్న పలు ఇబ్బందులను సర్పంచ్ ప్రసన్న ప్రవీణ్ ఆర్డిఒ. దృష్టికి తీసుకువచ్చారు. మిల్లర్ల వద్ద రైతులు ఇబ్బంది పడకుండా ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో తహశీల్దార్ పి.ఎఫ్రై, ఎడి పద్మిని, ఎఓ కె.ప్రసాద్, వెంకటలక్ష్మి, మాజీ సర్పంచ్ కరాటం సూర్య భాస్కరరావు, దొరబాబు,వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటరు ఫారం 6 ద్వారా తప్పని సరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని రూరల్ నియోజక వర్గ ఇఆర్ఒ. ఎస్.సరళ వందనం కోరారు. శనివారం కోలమూరు పంచాయతీ పరిధిలోని పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి, ఓటరు నమోదు కార్యక్రమం పరిశీలించారు. సరళ వందనం మాట్లాడుతూ స్పెషల్ సమ్మరీ రివిజన్ కింద డిసెంబర్ 2, 3 తేదీల్లో ప్రత్యేక ఓటరు నమోదు, ఓటరు గుర్తింపు శిబిరాలను ఏర్పాటుచేశామన్నారు.ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు డిసెంబర్ 9 వ తేదీ వరకు ఓటరు నమోదు ప్రక్రియ లో భాగంగా మార్పులు చేర్పులు, తొలగింపులు, కొత్త ఓటరు నమోదు కార్యక్రమం నియోజకవర్గ పరిధిలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రత్యేక ప్రచార కార్యక్రమంలో భాగంగా బూత్ స్థాయిలో బూత్ స్థాయి అధికారులు అందుబాటులో ఉంటారని తెలిపారు. 18 ఏళ్లు నిండిన, జనవరి ఒకటవ తేదీన నాటికి 18 ఏళ్లు నిండే యువ ఓటర్లు ముందుగా ఫారం 6 ద్వారా దరఖాస్తు చేసుకునే అవకాశం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఫారం 7 ద్వారా వేరే చోటుకి చెల్లిన, మరణించిన సందర్భంలో ఓటు తొలగింపు కోసం దరఖాస్తు చేసుకోవలసి ఉంటుందన్నారు. పేరులో తప్పులు ఉన్నా, ఫోటో మారిన, డోర్ నంబర్ మారినా అటువంటి వారు ఫారం 8 ద్వారా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. స్పెషల్ సమ్మరీ రివిజన్ లో వచ్చే ప్రతి ఒక్క దరఖాస్తు రిజిస్టర్ లో నమోదు చేయాలని, ఆయా దరఖాస్తులపై తీసుకున్న చర్యలు కూడా నమోదు చేయాలన్నారు. ఈ పర్యవేక్షణలో అరిఐ సాగర్, బిఎల్ఒలు పాల్గొన్నారు.

యానాం వార్తలు

రాయితీ గ్యాస్ వివరాలు ఆన్లైన్లో నమోదు చేసుకోవాలి

ప్రజాశక్తి - యానాం

పుదుచ్చేరి ప్రభుత్వం రాయితీపై ఇస్తున్న ఎల్పిజి గ్యాస్ వినియోగదారులు తమ వివరాలను ఆన్ లైన్ పోర్టల్లో నమోదు చేసుకోవాలని ఆర్ఎఒ మునిస్వామి తెలిపారు. యానాంలో కేవలం 3,900 మంది రేషన్కార్డు వినియోగదారులు మాత్రమే గ్యాస్ రాయితీకి నమోదు చేసుకున్నారన్నారు. మిగిలిన వారు వివరాలు నమోదు చేసుకోవాలని కోరారు.

మిచాంగ్ తుపానుపై సమావేశం మాట్లాడుతున్న ఆర్ఎఒ మునిస్వామి

తుపాను పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి - యానాం

మిచాంగ్ తుపాను పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆర్ఎఒ మునిస్వామి సూచించారు. స్థానిక ఆర్ఎఒ ఛాంబర్లో వివిధ శాఖల అధికారులతో తుపానుపై సమీక్షా సమావేశం నిర్వహించారు. 20 మంది ఎన్డిఆర్ఎఫ్ బృందం యానం చేరుకుందని, మత్స్యకారులెవ్వరూ సముద్రంలోకి వేటకు వెళ్లవద్దని సూచించారు. ఈ నెల 4న తీరం దాటుతున్న నేపథ్యంలో యానాంలో పాఠశాలలకు సెలవును పుదుచ్చేరి డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ పి.ప్రియదర్శిని ప్రకటించారు. ఈ మేరకు సెలవును ప్రాంతీయ విద్యాశాఖాధికారి పంపన లక్ష్మణ ప్రవీణ్ తెలిపారు.

ప్రమాదాలకు నిలయంగా సావరం కాలనీ రోడ్డు

ప్రజాశక్తి-మండపేట

మండలంలోని ఏడిద శివారు సావరంలోని పాతకాలనీ రోడ్డు ప్రమాదాలకు నిలయంగా మారింది. ఈ సిసి రోడ్డు సుమారుగా పది మీటర్ల మేర రెండుగా విడిపోయి ప్రమాదాలకు తలపిస్తోంది. దీంతో రాత్రి వేళల్లో ఇబ్బందులు పడుతున్నామని కాలనీవాసులు చెబుతున్నారు. పలువురు ప్రమాదాలకు గురవుతున్నారని వారు అంటున్నారు. ఇప్పటికైనా అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని వారు కోరుతున్నారు.

బీటలు తీసిన సావరం కాలనీ రోడ్డు

పోలింగ్ కేంద్రాల పరిశీలన

ప్రజాశక్తి-రామచంద్రపురం

ద్రాక్షారామ, రామచంద్రపురం పట్టణంలో గల పోలింగ్ స్టేషన్లను రామచంద్రపురం ఆర్డిఒ. సుధా సాగర్ శనివారం పరిశీలించారు. స్పెషల్ సమ్మరీ రివిజన్ -2024 లో భాగంగా జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో రెండు రోజులు పరిశీలన మార్పులు చేర్పులు ఏ విధంగా జరుగుతున్నాయో ఆయన పరిశీలించారు. ద్రాక్షారామంలో నస్సు వారి వీధి, మండల ప్రజా పరిషత్ ప్రైమరీ స్కూల్లో ఉన్న పోలింగ్ బూత్ నెం.76,77,78 లను, అదేవిధంగా రామచంద్రపురం అర్బన్లో జిల్లా ప్రజాపరిషత్ బాలికల పాఠశాల్లో పోలింగ్ బూత్ నెం. 10, 11, 12 లను సందర్శించారు. పోలింగ్ బూత్ అధికారులకు ఫారం6, ఫారం-7, ఫారం-8లకు సంబంధించి చేర్పులు, మార్పులు, తొలగింపులు గురించి జాగ్రత్తగా వ్యవహరించ వలసినదిగా ఆయన సూచనలు చేశారు. రెండు రోజులపాటు దీనిపై ఓటర్లు ప్రత్యేక అవగాహన కల్పించాలని, ఓటర్లు తమ ఓట్లను పరిశీలించుకోవాలని ఆయన తెలియజేశారు.

ద్రాక్షారామ పోలింగ్ బూత్ ను పరిశీలిస్తున్న ఆర్డిఒ

అగ్రిగోల్డ్ బాధితుల జిల్లా సమావేశం

ప్రజాశక్తి-అమలాపురం

రాష్ట్ర అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ పిలుపు మేరకు ఈనెల 4 నుంచి 18 వరకు జరిగే కార్యక్రమాల్లో భాగంగా జిల్లాల వారీగా సమావేశాలు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా శనివారం అమలాపురం బుద్ధ విహార్లో జిల్లా కార్యదర్శి శీలం లంకేశ్వరుడు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వి.తిరుపతిరావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాలుగా ఎన్నో పోరాటాల నిమిత్తం అగ్రిగోల్డ్ బాధితులు ఎదుర్కొంటున్న సమస్యలు, అలాగే రాష్ట్ర యూనియన్ పిలుపుమేరకు ప్రతి నియోజకవర్గంలో జరిగే దీక్షల అనంతరం ఈనెల 18న జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రాలు అందజేయడం తదితర కార్యక్రమాల గురించి వివరించారు. మరో ముఖ్య అతిథి సిపిఐ జిల్లా నాయకులు కె.సత్తిబాబు మాట్లాడుతూ అగ్రిగోల్డ్ బాధితుల ఉద్యమం మొదలైన నాటి నుంచి నేటి వరకు వారి పక్షాన నిలబడి ఈ సమస్య పరిష్కారం అయ్యేవరకు వెన్నంటే ఉండి సమస్య పరిష్కరించడం, వారి చివరి పైసా వారికి వచ్చేవరకు పోరాటం చేయటం వెనకాడబోమన్నారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ పి.శ్రీరామమూర్తి, పెంటపాటి బాలాజీ, బి.ధర్మారావు, అప్పారి శ్రీను, వి రామకృష్ణారావు, వైఎస్ఎన్.మూర్తి, నేతల సంజీవరావు, కె.మాణిక్యాలరావు, ఎస్.సుధీర్, బాధితులు, ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నిబంధనను అనుసరించి నోటీసులు జారీ చేయాలి

ప్రజాశక్తి-కొత్తపేట

ఫారం-7 తొలగింపునకు సంబంధించి ఎన్నికల సంఘం నిబంధనలు అనుసరించి స్థానిక అధికారులు ఓటరుకు నోటీసులు జారీ చేయాలని కొత్తపేట నియోజకవర్గ టిడిపి పోల్ కో ఆర్డినేటర్ ముత్యాల బాబ్జి అన్నారు. కొత్తపేట నియోజకవర్గంలో పలు పోలింగ్ బూత్ల్లో వైసిపి నాయకులు ఇచ్చిన ఫిర్యాదుల మేరకు ఓటర్లకు నోటీసులు జారీ చేయడం ఆందోళన కలిగిస్తోందన్నారు. ఒక పోలింగ్ బూత్ లో ఓటర్గా ఉన్న వ్యక్తి ఐదుకు మించి ఫారం సెవెన్ దరఖాస్తులు చేయడం నిబంధన ఉన్నా పదుల సంఖ్యలో దరఖాస్తు చేయడం, వాటిపై అధికారులు నోటీసులు జారీ చేయడం నిబంధనలను ఉల్లంఘించడమేనని అన్నారు. నియోజకవర్గ పరిధిలో పోలింగ్ స్టేషన్ వారీ ఒకే వ్యక్తి పేరున ఐదుకు మించి ఫిర్యాదులు చేయడంపై అధికారులు దృష్టి పెట్టాలన్నారు. కొత్తపేట నియోజకవర్గంలో పలు బూత్లల్లో ఒకే వ్యక్తి ఫిర్యాదు ఆధారంగా నోటీసులు జారీ చేసిన వివరాలను ఎన్నికల సంఘం అధికారులు దృష్టికి తీసుకు రావడం జరిగిందన్నారు. అర్హత కలిగిన ఓటరుకు నోటీసులు జారీ చేసి వారిని భయపెట్టే చర్యలు మానుకోవాలన్నారు. నిబంధనలను అతిక్రమిస్తున్న సంఘటనలపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు.

మండపేటలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ఎంఎల్ఎ వేగుళ్ల తదితరులు

టిడిపి ఆధ్వర్యంలో 'బాబు ష్యూరిటీ'

ప్రజాశక్తి-మండపేట

పట్టణంలోని 26,27,28 వార్డులలో "బాబు ష్యూరిటీ.. భవిష్యత్ గ్యారంటీ" కార్యక్రమంలో శనివారం సాయంత్రం పట్టణ అధ్యక్షులు ఉంగరాల రాంబాబు, టిడిపి, జనసేన శ్రేణులతో కలిసి ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు ఇంటింటికీ పర్యటించారు. టిడిపి, జనసేన ఉమ్మడి మినీ మేనిఫెస్టోలోని సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ టిడిపి జనసేన నాయకులు, కార్యకర్తలతో కలిసి పర్యటిస్తుంటే అది చూడలేని ఎంఎల్సి తోట త్రిమూర్తులు మా పర్యటనలో 10 మంది కూడా ఉండటం లేదంటూ తప్పుడు ప్రచారాలు చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో వైసిపి పాలనతో ప్రజలంతా విసిగిపోయారన్నారు. ముఖ్యంగా రైతులకు సంక్షేమం చేస్తామని ప్రచారంలో వచ్చిన వైసిపి ప్రభుత్వం రైతులను నట్టేట ముంచిందన్నారు. రైతు సంక్షేమం టిడిపితోనే సాధ్యమని అన్నారు. వైసిపి ప్రభుత్వంలో పేద, మధ్య తరగతి ప్రజలు ధరాభారంతో అల్లాడుతున్నారని, నిరుద్యోగులు ఉద్యోగాలకై ఆవేదన చెందుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

ప్రజాశక్తి-ముమ్మిడివరం

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని ఒఎన్జిసి డిజిఎం సందీప్ కుమార్ దాస్ అన్నారు. ట్రీ ప్లాంటేషన్ అండర్ ఎనర్జీ వీక్ 2024లో భాగంగా ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని డాక్టర్ ఎంజిఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో శనివారం ఒఎన్జిసి సహకారంతో పీపుల్ సర్వీస్ ఆర్గనైజేషన్ అధ్వర్యం లో ట్రీ ప్లానిటేషన్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి డిజిఎం సందీప్ కుమార్ దాస్ ముఖ్య అతిథిగా పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లానిటేషన్ ఆవశ్యకతను, వాతావరణంలో వచ్చే మార్పులను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో విశ్రాంత సిఎస్ఆర్ కో ఆర్డినేటర్ ఎ.శ్రీనివాస రావు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.ప్రభాకర్, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఎస్.వి.మంగారామ్, అధ్యాపకులు కె.శ్రీనివాసరావు, రామరాజు, రమాదేవి లైబ్రేరియన్, విజయ కుమార్తో పాటు పీపుల్ సర్వీస్ ఆర్గనైజేషన్ గౌరవ అధ్యక్షుడు టి.నాగరాజారావు, అధ్యక్షుడు కన్నెడి వెంకటేశ్వరరావు సంస్థ సభ్యులు మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ముమ్మిడివరం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ట్రీప్లానిటేషన్లో పాల్గొన్న సందీప్కుమార్దాస్

భూహక్కుల చట్టం రద్దుకు డిమాండ్

ప్రజాశక్తి-రాజోలు

ఆంధ్రప్రదేశ్ భూహక్కుల చట్టం-2022 ను ప్రభుత్వం తక్షణమే రద్దు చేయాలని రాజోలు బార్ అసోసియేషన్ సభ్యులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం న్యాయవాదులు విధులు బహిష్కరించారు. అనంతరం బార్ అసోసియేషన్ భవనం వద్ద నిరసన తెలిపారు. ఈసందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు కోట సుధాకర్,కె. శేషగిరి మాట్లాడుతూ 2022 భూహక్కుల చట్టం ప్రజా వ్యతిరేక చట్టం అని అన్నారు. ఈ కొత్త చట్టం వలన ప్రజలకు స్థిరాస్తుల విషయంలో ఎన్నో సమస్య ఏర్పడితే తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయని అన్నారు. ఈచట్టం పై ప్రభుత్వం ఇంత వరకూ ప్రజలకు ఎలాంటి అవగాహన కల్పించలేదని అన్నారు. ఈ చట్టాన్ని రద్దు చేయాలని సోమవారం స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్కు వినతిపత్రం సమర్పిస్తామని సుధాకర్ తెలిపారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సభ్యులు ఉమా మహేశ్వర రావు, నీతిపూడి సత్యనారాయణ, జి.రజిత, మామిడిశెట్టి సాయి బాబు, ధన్వంతరి, చింతాప్రసాద్, జి.రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

10న శెట్టిబలిజ వన సమారాధన

ప్రజాశక్తి-కాట్రేనికోన

అమలాపురం, కొంకాపల్లి సత్యమ్మ తల్లి గుడి వద్ద ఈనెల 10న నిర్వహించే కోనసీమ శెట్టిబలిజ కార్తీక మాస వన సమారాధనను ప్రతి ఒక్కరు విచ్చేసి విజయవంతం చేయాలని శెట్టి బలిజ సంఘం నాయకులు, ఎస్ ఎ ఎఫ్ అధినేత వాసంశెట్టి సుభాష్ పిలుపునిచ్చారు. శనివారం కాట్రేనికోన మండలంలోని పల్లంకుర్రు, కందికుప్ప, కాట్రేనికోన, దొంతి కుర్రు, కొప్పిగుంట, కుండలేశ్వరం, వేట్లపాలెం తదితర గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి ఆహ్వాన కరపత్రాలు అందించారు. ఆయా గ్రామాల్లో శెట్టిబలిజ సంఘాలు తరపున సుభాష్ కు ఘనస్వాగతం లభించింది. ఈ సందర్భంగా సుభాష్ మాట్లాడుతూ శెట్టిబలిజ సంఘీయులలో ఐకమత్యాన్ని, సంఘటితశక్తిని చాటి చెప్పేందుకే ప్రతి ఏటా మాదిరిగా ఈ ఏడాది భారీ ఎత్తున వన సమారాధన నిర్వహిస్తున్నట్లుతెలిపారు. కాట్రేనికోనలో గణేష్ శెట్టిబలిజ సంక్షేమ సంఘం తరపున సుభాష్ ను సత్కరించారు. ఈ కార్యక్రమంలో కొప్పిశెట్టి ఆనందరావు, మట్టపర్తి వెంకటేశ్వరరావు,పితాని వెంకటరావు, చిల్ల సత్తిబాబు, కముజు సరేశ్వరరావు, మట్టపర్తి గణేష్, వాసంశెట్టి రాజా రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు బిసి ఉద్యోగ సంక్షేమ సంఘం వన సమారాధన

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

అమలాపురం కొంకాపల్లిలోని ఎత్తు రోడ్డు సమీపంలోని సత్తెమ్మ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో జిల్లా బిసి ఉద్యోగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ప్రథమ కార్తీక వన సమారాధన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కార్యవర్గం శనివారం తెలిపింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిలుగా బిసి సంఘ నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లాలో ఉన్న బిసి ఉద్యోగులు అధిక సంఖ్యలో హాజరుకావాలని సమావేశం కోరింది.

జలజీవన్ నిధులతో రక్షిత తాగునీరు

ప్రజాశక్తి - మామిడికుదురు

గ్రామాల్లో జలజీవన్ మిషన్ నిధుల తో అందరికీ పూర్తి స్థాయి లో తాగు నీరు అందిస్తున్నామని పి.గన్నవరం ఎంఎల్ ఎ కొండేటి చిట్టిబాబు అన్నారు. మామిడికుదురు మండలంలోని పెదపట్నంలో జలజీవన్ మిషన్ నిధులు రూ.27.84లక్షలతో నిర్మిస్తున్న పైప్లైన్ నిర్మాణపనులకు శనివారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ కొండేటి చిట్టిబాబు మాట్లాడుతూ జలజీవన్ మిషన్ నిధులతో పూర్తిస్థాయిలో తాగు నీటి సమస్య పరిష్కారం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుబ్బలసత్య, వైసిపి మండల అధ్యక్షుడు కొమ్మూల రాము, మరియు సచివాలయసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పైప్లైన్ నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న ఎంఎల్ఎ చిట్టిబాబు

CHANGE OF NAME

I, undersigned MOHAMMED AKBAR (Old Name) S/o AHMAD HUSSAIN (Late), Aged 72 Years, Resident of D.No.2-13-16, Santhi Nagar, Nidadavole-534 301, A.P. Changing my name form MOHAMMED AKBAR (Old Name) to MOHAMMAD AKBAR (New Name) hence forth I am being called as MOHAMMAD AKBAR (New Name) for all purposes.

CHANGE OF NAME

I, undersigned FATHIMUNNISA MOHAMMED(Old Name) W/o MOHAMMAD AKBAR, Aged 68 Years, Resident of D.No.2-13-16, Santhi Nagar, Nidadavole-534 301, A.P. Changing my name form FATHIMUNNISA MOHAMMED (Old Name) to FATIMUNNISA (New Name) hence forth I am being called as FATIMUNNISA (New Name) for all purposes.

PUBLICATION
In the Court of the Hon'ble Senior Civil Judge, Amalapuram
O.P. No. 174 of 2022

Between:
Padala Srisatya, W/o. Srinivasa Reddy, D.No. 2-5-37, Sri Ganesh Gas & General Stores, Sitapathiraopeta, Amalapuram, Dr. B.R.Ambedkar Konaseema Dist., ...Petitioner
Vs
Budda Lakshmi Amrutha, Pujitha Hospital, Panta Kalva Road, NTR Circle, Near Saptagiri Bank, Patamata, Benz Circle, Vijayawada - 520010, NTR Dist., ...2nd Respondent

The above named petitioner has instituted the above petition against you, and the same stands posted to 14-12-2023 at 10.30 A.M for your appearance. You are hereby required to appear personally or through advocate attend before this Hon'ble Court at 10.30 AM and file your objections if any, failing which the matter will be heard and determined in your absence exparte as per law.

//By the orders of the Hon'ble Court//

D.V.V.S.MURTHY
Advocate, Amalapuram
Cell: 9848344577
Amalapuram
Dt. 30-11-2023

In the Court of the IIIrd Additional District Judge at Kakinada
A.S. No. 40/2023

Between:
Allu Veera Venkata Srinivasa Rao ...Appellant/ Defendant
AND
Kesavarapu Venkateswara Rao ...Respondent/ Plaintiff

To:
Kesavarapu Venkateswara Rao, S/o. Mallikarjuna Rao, aged 59 years, Business, R/o. D.No. 1-B, Satyadurga Nagar, Turangi, Kakinada. ...Respondent

పై నెంబరు అప్పీలు దావాలో రెస్పాండెంటు అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినను మీరు తీసుకొనకుండా తప్పించుకుని తిరుగుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం ది. 11-12-2023వ తేదీకి వాయిదా వేసినారు.. మీరు ఆరోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు మీరు స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరు అయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై అప్పీలు దావాను మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

G.DIVYA SREE VIDYA
D/o. G.PAIDARAO, Advocates
Kakinada, Cell: 9246699297

వేలం ప్రకటన
మహారాజశ్రీ పిఠాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P. 32/2018 in O.S. 119/2016

Between:
శీరం రాజశేఖర్ ...DHR
మరియు
శీరం లక్ష్మినారాయణ ...JDR

పై నెంబరు అమలులో ఈ దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని ది. 18-12-2023వ తేదీన ఉదయం 10.30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట బహిరంగ వేలం వేయబడును. ఆసక్తి గల వారు వేలంలో పాల్గొని పాడుకొనవలసిందిగా తెలియజేయడమైనది. వివరములు కోర్టు వారు శ్రీ కోర్టు వారి నజారత్లో గాని, DHR అడ్వకేట్ గారి ఆఫీసులో గాని తెలుసుకోవలెను.

షెడ్యూలు: తూర్పుగోదావరి జిల్లా, పిఠాపురం సబ్-రిజిష్ట్రి, పిఠాపురం మునిసిపాలిటీ, పిఠాపురం 3వ వార్డులో 164 చదరపు గజముల విస్తీర్ణంగా గల D.No. 3-2-27/C/1 RCC డాబా ఇంటికి హద్దులు. తూర్పు: దండి జ్యోతి గారి ఇల్లు. దక్షిణం: శీరం గోపాలకృష్ణ గారి ఇల్లు మరియు స్థలం. పడమర: రోడ్డు. ఉత్తరం: శీరం నాగ సత్యనారాయణ గారి ఖాళీ స్థలం.

పై హద్దుల మధ్యస్తమయిన ఆర్సిసి డాబా ఇల్లు, అందలి దారి మార్గములు, నీటి వనరులు మరియు ఎలక్ట్రికల్ ఫిటింగులు సమస్త యీజుమెంటు హక్కులతో సహా వేలం వేయబడును.

అమీన విలువ: రూ. 25,00,000=00
D.Hr విలువ: రూ. 12,00,000=00

శ్రీ పడాల రవి
శ్రీ యాళ్ళ బదరీనారాయణమూర్తి
అడ్వకేట్స్, పిఠాపురం
పిఠాపురం
ది.29-11-2023

ప్రకటన
మహారాజశ్రీ కాకినాడ 5వ అదనపు జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
O.S. No. 848/2023

Between:
ముప్పిడి సూర్యావతి అనే భానుమతి ...వాది
మరియు
1) చోడిశెట్టి కామేశ్వరి, W/o.(లేటు) రామారావు, డో.నెం.13-4-34, చలికివారి వీధి, సామర్లకోట, కాకినాడ జిల్లా.
2) చోడిశెట్టి ప్రసాద్, S/o. (లేటు) రామారావు, డో.నెం.13-4-34, చలికివారి వీధి, సామర్లకోట, కాకినాడ జిల్లా.
3) చోడిశెట్టి అచ్చిరాజు, S/o. (లేటు) రామారావు, డో.నెం.13-4-34, చలికివారి వీధి, సామర్లకోట, కాకినాడ జిల్లా.
4) చోడిశెట్టి పాపారావు, S/o.(లేటు) రామారావు, డో.నెం. 13-4-34, చలికివారి వీధి, సామర్లకోట, కాకినాడ జిల్లా.
...ప్రతివాదులు

పై నెంబరు దావాలో 1 నుండి 4 ప్రతివాదులకు శ్రీ కోర్టువారి నుండి ఎన్నిసార్లు సమన్లు పంపించిననూ తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నందున, సదరు 1 నుండి 4 ప్రతివాదులు ది. 22-12-2023 సం॥రం తేదీన ఉదయం గం. 10-30 ని॥లకు స్వయంగా గానీ, ప్లీడరు గారి ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు తెలుపగలరు. లేని యెడల పై నెంబరు దావా మీ పరోక్షంలో శ్రీ కోర్టువారు తగు చర్యలు గైకొనగలరు.

N.V.హయగ్రీవరావు, అడ్వకేట్
డో.నెం. 21-1-7, సాలిపేట
కాకినాడ. సెల్: 98495 99091
కాకినాడ.
ది.02-12-2023